# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 25-09-2016**

మెదక్ జిల్లా ఏడుపాయలలో చిక్కుకున్న 24 మంది కూలీలను రక్షించడానికి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు చూపిన చొరవ ఫలించింది. ఏడుపాయల వద్ద బ్రిడ్జి పనుల కోసం నాలుగురోజుల క్రితం ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 24 మంది కూలీలు (వారిలో ఒకరు మహిళ) వెళ్లారు. ఇంతలో సింగూరు నుంచి నీటి ప్రవాహం ఘనపురం చేరింది. ఘనపురం వద్ద కూడా నీరు విడుదల చేయడంతో వారు రెండు ఏరుల మధ్య ఉన్న భుభాగంలో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న అధికార యంత్రాంగం శనివారం ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చింది. దీంతో ముఖ్యమంత్రి అక్కడికి ప్రభుత్వ హెలిక్యాప్టర్ పంపడానికి ప్రయత్నించారు. ఎయిర్ ఫోర్స్ హెలిక్యాప్టర్ అయితే తప్ప మనుషులను అక్కడి నుంచి లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని తేలింది. దీంతో ముఖ్యమంత్రి ఎయిర్ ఫోర్స్ అధికారులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం ఎయిర్ ఫోర్స్ హెలిక్యాప్టార్ ఏడుపాయలకు చేరుకొని 24 మంది కూలీలను రక్షించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, కలెక్టర్ రోనాల్డ్ రాస్ ఏడుపాయాలలో ఉండి సమీక్షించారు. కూలీలను సురక్షితంగా బయటకు తేవడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఇబ్బంది కలిగినా వెంటనే స్పందించి ఆదుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**